# క్రీడలతోనే శారీరక,మానసిక ప్రశాంతత

పెనమలూరు,జనవరి13, ప్రభాతవార్త : విద్యార్థులు విద్యారంగంలోనే కాకుండా క్రీడారంగంలో కూడా తమదైన ప్రతిభను చూపించినప్పుడే మానసికోల్లాసం,క్రమశిక్షణ గెలుపును ఎలా కైవసం చేసుకోవాలో నూతన ఆలోచనలు కలుగుతాయని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు.క్రీడలు మానసిక ప్రశాంతతను ఏర్పరుస్తాయని ఈ పంథాలోనే ఆగష్టు15వ తేదీ నుంచి జనవరి 12వతేదీ వరకు భాష్యం విద్యాసంస్థలు క్రీడా పోటీలు నిర్వహించిందని తెలిపారు.ఈ సందర్భం గా వివరాలు తెలుపుతూ కృష్ణాజోన్‌లోని కబడ్డీపోటీల్లో కృష్ణనైట్స్, ప్రకాశం పంథర్స్, కోకో పోటీల్లో రాయలసీమ రాయల్స్,నరసారావుపేట నింజాస్ జట్టులు విజయం సాధించగా కృష్ణా నైట్‌టీమ్ చెస్‌క్రీడ ప్రథమస్థానంలోను, కబడ్డీ,రన్నింగ్,క్యారమ్స్, క్రీడల్లో ద్వితీయస్థానం సాధించి ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకొని విజయదుందుభి మోగించిందని తెలిపారు. గెలుపొందిన విజేత జట్లకు మంగళవారం భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ, వైస్‌ఛైర్మన్ హనుమంతరావు ,మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్‌రామ్ బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో జోసెఫ్‌జోషి, శివన్నారాయణ, అరుణ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# నేడు వేంకటేశ్వరుని కళ్యాణం

విజయవాడ కార్పొరేషన్,జనవరి 13,ప్రభాతవార్త: విజయవాడ,పున్నమితోట లోని తిరుమల తిరుపతి దేవస్థానంలో బుధవారం వేంకటేశ్వరుని కళ్యాణాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ సూపరింటెండ్ మల్లిఖార్జునరావు,ఆలయ ఇనస్పెక్టర్ లలితా రమాదేవిలు తెలిపారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తామని, అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.

# విజయవాడ వార్త

# 6నెలలుగా బస్‌షెల్టర్ పైకప్పు లేక ప్రయాణీకులు పాట్లు

ఎ కొండూరు, జనవరి 13, ప్రభాతవార్త : విజయవాడ మైలవరం ఎ కొండూరు తిరువూరు ఎన్‌హెచ్-30పై మండల కేంద్రమైన ఎ కొండూరులోని పెట్రోల్ బంక్ వద్ద ఎన్‌హెచ్-30 అధికారులు ప్రయాణీకుల కోసం ఏర్పాటు చేసిన ఐనర్ బస్‌షెల్టర్‌కు పైకప్పు గాలి దుమ్ముకు ఎగిరిపోయి సుమారు 6నెలలు కావస్తున్నా, సంబంధిత అధికారులు బస్‌షెల్టర్ పైకప్పు నేటివరకు ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణీకులు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా సంబంధిత జాతీయ రహదారి-30పై విజయవాడ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని బస్‌షెల్టర్ పైకప్పును వెంటనే ఏర్పాటు చేసి తమ కష్టాలను గట్టెంక్కించాలని ఈ మండల ప్రాంత ప్రయాణీకులు విజ్ఞప్తి చేశారు.



# పోలీసు గ్రౌండ్స్‌లో సంక్రాంతి సంబరాలు

## ముఖ్య అతిథిగా హాజరైన డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

విజయవాడ కార్పొరేషన్,జనవరి 13,ప్రభాతవార్త: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ రాజశేఖర్‌బాబు నేతృత్వంలో సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ గ్రౌండ్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా దంపతులు పాల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలీసు అధికారులు,సిబ్బంది,వారి కుటుంబ సభ్యులతో కలిసి సాంప్రదాయ పద్ధతుల్లో పండుగ వేడుకలు నిర్వహించారు. భోగి మంటలు,ధాన్యపు రాశులు,హరిదాసులకు ధాన్యపు రాసుల అందజేతతో పాటు గ్రామీణ వాతావరణం ప్రతిబింబించే ఏర్పాట్లు చేశారు. గంగిరెద్దులు,డూడూ బసవన్నలు,ఎడ్లబండ్లు,ముత్యాల గొబ్బెమ్మలు,ముగ్గుల రంగవల్లులతో పండుగ శోభ పెరిగింది. కోలాలం,కర్రసాము,కబడ్డీ,వాలీబాల్,టగ్ ఆఫ్ వార్ వంటి సంప్రదాయ క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించి కార్యక్రమాన్ని ఉత్సాహంగా ముగించారు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు.ఐక్యత,సామరస్యం ,సానుకూల జీవనంపై సందేశం ఇచ్చారు. సిపి రాజశేఖరబాబు డిజిపి హరీష్‌కుమార్ గుప్తాకు కృతజ్ఞతలు తెలుపుతూ పోలీసు కుటుంబాలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బెట్టింగులు,కోడిపందాలు ఆడవద్దని సూచిస్తూ సంప్రదాయ క్రీడలతో ఆనందంగా సంక్రాంతి జరుపుకోవాలని పిలుపునిచ్చారు.



# సంక్రాంతి ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు పంపిణీ

తిరువూరు, జనవరి 13, ప్రభాతవార్త : ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు నియోజకవర్గం, తిరువూరు మండలం, కోకిలంపాడు గ్రామంలో సింజెంటా ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలో పాల్గొని విజయం సాధించిన వారికి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు బహుమతులను అందజేయడం జరిగింది. సంక్రాంతి పండుగ వేళ సింజెంటా కంపెనీ కోకిలంపాడు గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం పట్ల ఆయన సంతోషం వ్యక్త పరిచారు. కార్యక్రమంలో సింజెంటా కంపెనీ ప్రతినిధులు, గ్రామ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కోడిపందేలను అడ్డుకోండి..

## - హైకోర్టు ఆదేశాలను పకడ్బందీగా అమలు చేయాలి - పోలీసు శాఖకు జంతు ప్రేమికుల వినతి

ఎ కొండూరు, జనవరి 13, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో తిరువూరు విసన్నపేట గంపలగూడెం మండలాల్లో ఈ



సంక్రాంతి పండుగ సందర్భంగా అధికార పార్టీకి చెందిన నాయకులు కొందరు సంక్రాంతి సంబరాల ముసుగులో కోడిపందాలు పేకాట కోసాట గుండాట లాంటి జూద క్రీడల కోసం బరులు చేర్పాటు చేయడం ఆ బరులను పోలీస్ రెవిన్యూ శాఖల అధికారులు తొలగించే ఏర్పాట్లు చేయకపోవడం పట్ల పై మండలాలకు చెందిన జంతుప్రేమికులు సీనియర్ సిటీజన్లు స్వతంత్ర సమరయోధులు రచయితలు కవులు కళాకారులు అధికారుల తీరును తీవ్రంగా ఆక్షేపించారు. ఒక్క పక్క హైకోర్టు ఆదేశాలు ఉన్నా కనీసం పై శాఖ అధికారులు ఏర్పాటు చేసిన బరులను ధ్వంసం చేసి 144 సెక్షన్ విధించకపోవడం పట్ల జిల్లా పోలీస్ శాఖ ఉన్నతాధికారుల తీరును జంతు ప్రేమికులు విమర్శించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగ 3 రోజులు ఈ జూదక్రీడలు ముమ్మరంగా నిర్వహించడానికి నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇకనైనా పై మండలాల్లో నిర్వాహకులు ఏర్పాటు చేసిన కోడిపందాల బరులను ధ్వంసం చేసి బరుల వద్ద 144 సెక్షన్ అమలు చేసి జంతు నిరోధక చట్టం కింద నిర్వాహకులపై కేసు నమోదు చేసి జూద క్రీడల బరులను ధ్వంసం చేసి హైకోర్టు ఆదేశాలను తుంగో తొక్కకుండా పకడ్బందీగా అమలు చేసి ప్రశాంత వాతావరణం నెలకొల్పి ఈ జూద క్రీడల్లో కొన్ని కుటుంబాలు నష్టపోకుండా పచ్చని సంసారాలు కాపాడాలని అనేకమంది జంతు ప్రేమికులు కోరుతున్నారు.

# ఖాళీ స్థలాల పన్ను బకాయిదారుల స్థలాల్లో నోటీసు బోర్డులను ఏర్పాటు చేసిన విఎంసి సిబ్బంది

విజయవాడ కార్పొరేషన్,జనవరి 13,ప్రభాతవార్త : ఖాళీ స్థలాల పన్నుల బకాయిదారుల స్థలాల్లో నోటీసు బోర్డులు ఏర్పాటు చేశామని కార్పొరేషన్ డిప్యూటీ కమీషనర్(రెవిన్యూ) జి.సృజన పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జోజినగర్ ,విద్యాధరపురం,వెటర్నరీ కాలని, కండ్రిక, క్రీస్తురాజపురం ప్రాంతాల్లో ఖాళీ స్థలాల పన్ను బకాయిదారుల స్థలాల్లో నోటీసు బోర్డులను విఎంసి సిబ్బంది ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ మూడు సర్కిల్స్ పరిధిలో గల ఖాళీ స్థలం పన్ను చెల్లించకుండా ఉన్న



పనున బకాయిదారులను గుర్తించి,క్షేత్ర స్థాయిలో వారి ఖాళీ స్థలాలో నోటీసు బోర్డులను ఏర్పాటు చేసి నోటీసులు జారీ చేశారు. అందులో భాగంగా ఈ నెల 9వ తేదీ నుండి ఇప్పటి వరకు సుమారు 50 నోటీసు బోర్డుల వరకు ఏర్పాటు చేసారని, కావున విజయవాడ నగర ప్రజలు నగరపాలక సంస్థ వారికి సహకరించి వెంటనే వారి ఖాళీ స్థలాలపై ఉన్న పన్ను బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర ఏయువి శర్మ,రెవిన్యూ ఇనస్పెక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# 28వేల ఉచిత మొక్కలను పంపిణీ చేశాం

## డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్

విజయవాడ కార్పొరేషన్,జనవరి 13,ప్రభాతవార్త: విజయవాడ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటి వరకు



28 వేల మొక్కలను పంపిణీ చేశామని డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ సిఎం చంద్రబాబునాయుడు సంకల్పిస్తున్న హరితాంధ్రప్రదేశ్‌లో భాగంగా నగరపాలక సంస్థ చేస్తున్న ఉచిత పండ్ల,పూల మొక్కల పంపిణీ కార్యక్రమంలో మామిడి-6వేలు, జామ-6000, నూరు వరహాలు-10000 పంపిణీ చేశామని, సంక్రాంతి పండుగ తర్వాత గులాబీ,మందార మొక్కలను కూడ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ఉచిత పండ్ల,పూల మొక్కల పంపిణీ కార్యక్రమం ద్వారా నగర కాలుష్యాన్ని తగ్గించే దిశగా విజయవాడ నగరపాలక సంస్థ పనిచేస్తుందని ప్రజలందరూ దీనిలో పాల్గొని వారు కూడా కాలుష్యాన్ని తగ్గించే ఈ కార్యక్రమంలో ప్రధాన పోషిస్తున్నారన్నారు.

# కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

## గుంటూరు జిల్లా ఎస్పీ

గుంటూరు క్రైమ్, జనవరి13,ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు, ఇతర మూగజీవాలతో క్రీడలు నిర్వహించి జీవహింసకు పాల్పడకుండా నిరోధించేందుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను కఠినంగా అమలు చేయాలని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్ని శాఖల అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశాలు చేశారు.ఎస్పీ ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టబడ్డాయి.ఇందులో భాగంగా గతంలో కోడి పందేలు నిర్వహించిన వ్యక్తులు, కోళ్ళకు కత్తులు కట్టేవారు, పందెం కోళ్ళను పెంచేవారు, కోడి పందేల బరులు ఏర్పాటు చేసిన వారిని గుర్తించి పోలీస్ స్టేషన్లకు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించా మన్నారు. కోడి పందేలు నిర్వహించినా, వాటిలో పాల్గొన్నా,కోళ్ళకు కత్తులు కట్టినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి, సంబంధిత వ్యక్తులను బైండ్ ఓవర్ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందేలను పూర్తిగా నిరోధించేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి, నిరంతర నిఘా,గస్తీ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అవసరమైన ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా కూడా గస్తీ చేపడుతున్నారని అధికారులు పేర్కొన్నారు. అంతేకాకుండా, ప్రతి గ్రామంలో కొంతమంది గూఢాచారులను నియమించి, వారి ద్వారా కోడి పందేలు, పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తూ, తక్షణమే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# డా.విజయ్ రాజ్‌కు ప్రతిష్ఠాత్మక డా॥బిఆర్ అంబేడ్కర్ గ్లోబల్ పీస్ అవార్డు

విజయవాడ, జనవరి 13, ప్రభాతవార్త : డా.విజయ్ రాజ్‌కు సామాజిక న్యాయం, మానవ సంక్షేమం, మహిళలు మరియు యువత నైపుణ్యాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ మరియు సహాయక చర్యలు, ఆరోగ్య శిబిరాల నిర్వహణ, పారాలింపిక్స్ క్రీడాకారులకు ఆహారం, పేదలకు దుస్తులు మరియు దుప్పట్లు పంపిణీ చేయడం వంటి మానవతా సేవల్లో చేసిన విశేష కృషికి కారుణ్య హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రతిష్ఠాత్మకమైన డా. బి.ఆర్.అంబేడ్కర్ గ్లోబల్ పీస్ బెస్ట్ హ్యూమానిటేరియన్ అండ్ సోషల్ యాక్టివిస్ట్ అవార్డు -2026తో ముంబయిలోని జీసీసీ క్లబ్ హోటల్‌లో నిర్వహించిన గ్లోబల్ పీస్ సమ్మిట్‌లో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఆ క్రమంలో డా. విజయ్ రాజ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు కృతజ్ఞతలు తెలిపారు.




# పట్టణంలో సమస్యలను పరిష్కరించండి

తిరువూరు, జనవరి 13, ప్రభాతవార్త : సిపిఎం తిరువూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తిరువూరు పట్టణంలో పెద్ద ఎత్తున దోమలు విజృంభిస్తున్నాయని ప్రజలు సాయంత్రం ఆరు గంటలు దాటిన తర్వాత బయటకు వచ్చే పరిస్థితి లేదని తక్షణమే పెద్ద ఎత్తున తిరువూరు పట్టణంలో



అన్ని వార్డుల్లో ఫాగింగ్ చేయాలని దోమల లార్వాని అరికట్టే మందు పిచికారి చేయాలని సైడ్ కాలువలు నీరు పారే విధంగా చేయాలని ఖాళీ ప్రదేశాల్లో నిల్వ ఉంటున్న చెట్లను వ్యర్థాలను తొలగించాలని ప్రజలను దోమల బారిన కాపాడి విషజ్వరాలు డెంగ్యూ మలేరియా రాకుండా పెద్ద ఎత్తున చర్యలు చేపట్టాలని, కోతులు, కుక్కలు సమస్యను పరిష్కరించాలని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మనోజకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ కార్యదర్శి ఎం నాగేంద్రప్రసాద్ పట్టణ కమిటీ సీనియర్ నాయకులు ఎస్వీ భద్రం కమిటీ సభ్యులు బి వెంకటేశ్వరావు ఏ రవి సిహెచ్ సురేష్ షేక్ నాగుల్ మీరా పంతంగి శ్రీనివాసరావు కే వెంకటరత్నం ఎస్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా కంకిపాడు స్వచ్ఛ సంక్రాంతి సంబరాలు

కంకిపాడు జనవరి13,ప్రభాతవార్త : పండుగలలో సంక్రాంతి పండుగకు ప్రత్యేక స్థానం ఉందని జిల్లాలో ఉన్న అన్ని పంచాయతీలలో స్వచ్ఛ సంక్రాంతి



కార్యక్రమాలు జరుగుతాయని ప్రజలు విచ్చేసి పండుగను ఆస్వాదించాలని డిప్యూటీ ఎంపిడిఓ కిరణ్మయి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంగురంగుల ముగ్గులు, గాలిపటాలు,బంధుమిత్రుల రాకతో సందడి వాతావరణం నెలకొల్పే ఈ పండుగకు పంచాయతీ వ్యవస్థ మరింత శోభను పెంచేలా స్వచ్ఛసంక్రాంతి కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ఉద్యోగాలు,వ్యాపారాల నిమిత్తం వేరే ఊర్లలో ఉంటూ సంక్రాంతి పండుగకు తమ సొంత ఊరు వచ్చే కంకిపాడు బంధువులు అందరి కలయికతో ఇబ్బందులు లేకుండా ఆహ్లాదంగా ప్రశాంతంగా పండుగను జరుపుకోవాలనేదే స్వచ్ఛ సంక్రాంతి ముఖ్యఉద్దేశ్యమని తెలిపారు.కంకిపాడు సెక్రటరీ రాజేంద్రవరప్రసాద్ మాట్లాడుతూ మన సాంప్రదాయ సంస్కృతులను తిలకించడానికి వచ్చే వారికి ఆహ్వానించేలా ఐ లవ్ కంకిపాడు హోర్డింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలచిందని తెలిపారు.




గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గం నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు వీక్షిస్తున్న నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, పలువురు కార్పొరేటర్లు, స్థానిక ప్రజలు
గుంటూరు కార్పొరేషన్, జనవరి13, (ప్రభాతవార్త)

# జూదక్రీడలు లేకుండా చేసిన ఎస్సై



ఎ కొండూరు, జనవరి 13, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో కోడిపందాల బరులు లేకుండా కోడిపందాలు, జూద క్రీడలు లేకుండా సుఖ సంతోషాలతో ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఈ సంక్రాంతి పండుగ చేసుకునే విధంగా మండలంలో ప్రజా శాంతిని నెలకొల్పిన ఒకేఒక్క మగాడు ఎ కొండూరు ఎస్సై గంధం మహాలక్ష్మడు అని మండల ప్రాంత ప్రజలు జంతు ప్రేమికులు సోషల్ వర్కర్లు సీనియర్ సిటీజన్లు మేధావులు కవులు రచయితలు కళాకారులు హాట్సాఫ్ అంటూ ప్రశంసించారు. తిరువూరు నియోజకవర్గం తిరువూరు గంపలగూడెం విసన్నపేట మండలాల్లో అధికార పార్టీకి చెందిన నేతలు పండుగ వారం ముందే బరులు ఏర్పాటు చేసి అక్కడ అవసరమైన కుర్చీలు బల్లలు ఇంకా ఇతర జూద క్రీడలకు సంబంధించిన ఏర్పాటు చేసినా కనీసం పోలీస్‌శాఖ రెవిన్యూ శాఖ ఆయా పరిసర ప్రాంతాల్లో కన్నెత్తి జూడకపోవడం హైకోర్టు ఆదేశాలను ఆయా శాఖల అధికారులు తుంగలో తొక్కినట్లేగా అని పలువురు అధికారుల తీరును తీవ్రంగా విమర్శించారు. కాని ఎ కొండూరు మండలంలో ప్రతి ఏడాది నిర్వహించే కోడిపందాల బరులు ఈ ఏడాది బరులు లేకుండా, కోడిపందాలు లేకుండా మందుబాబుల వీరంగం లేకుండా చేసిన ఎ కొండూరు ఎస్సై గంధం మహాలక్ష్మడుకి మండల ప్రాంత ప్రజలు హాట్సాఫ్ అంటున్నారు. ఇటువంటి ఎస్సైని రాష్ట్ర డిజిపి సత్కరించి గోల్డ్‌మెడల్ ఇవ్వాలని మండలంలోని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ వర్గాల ప్రజలు విజ్ఞప్తి చేశారు.

సంక్రాంతి శుభాకాంక్షలు
మండలప్రజలకు,రైతులకు,అధికారులకు,అనధికారులకు,
ప్రజా ప్రతినిధులకు,శ్రేయోభిలాషులకు
భోగి,సంక్రాంతి,కనుమ
శుభాకాంక్షలు.
నాగ సింధు స్పిన్నింగ్‌మిల్స్ (ప్రై.లి).
కనకదుర్గగుడి ఎదురు
కృష్ణారావుపాలెం గ్రామం,
ఎ కొండూరు మండలం,ఎన్టీఆర్‌జిల్లా,ఏపి.

## మెరుగైన విద్యుత్ సరఫరాకు కూటమి ప్రభుత్వం చర్యలు: చీఫ్‌విప్ జీ.వీ

### జగన్ హయాంలో 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచి దోపిడి

### పట్టణంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

వినుకొండ,జనవరి13,ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యుత్తు సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు కూటమి ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్తును అందిస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్, సీనియర్ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు తెలిపారు. వినుకొండ పట్టణంలోని 20వ వార్డ్ మార్కాపురం రోడ్డు ఆశా ధియేటర్ వద్ద, తిమ్మాయపాలెం రోడ్డు ఖబరస్థాన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన 100 కెవి ట్రాన్స్ఫర్మర్లను చీఫ్‌విప్ జీ.వీ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. స్థానిక ఆశా ధియేటర్ పక్క వీధిలో అచ్యుత కొండలు అనే వ్యక్తి ట్రాన్స్ఫర్మర్ సమస్య ఉందని మంత్రి నారా లోకేష్ బాబుకు ఎక్స్





వేదికగా సమస్య తెలియజేయగా వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఆ ప్రాంత ప్రజలతో మాట్లాడి అధికారులను పిలిపించి ప్రమాద భరితంగా ఉన్న ట్రాన్స్ఫర్మర్ను మార్పించి లోవోల్టేజీ సమస్యను పరిష్కరించడం జరిగిందని జీ.వీ చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. వినుకొండ నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా ప్రజలు వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో విద్యుత్తు రంగాన్ని సర్వ నాశనం చేశారని 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై అధిక భారాన్ని మోపి దుర్మార్గమైన పాలన సాగించారన్నారు. నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు 18 నెలల పాలనలో నియోజకవర్గానికి 11.86 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. టిట్కో గృహాల వద్ద 2.85 కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగిందని, పట్టణంలో లోవోల్టేజ్ సమస్య పరిష్కారానికి ఎన్ఎస్‌పి స్థలంలో మరో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 1.20 కోట్లతో 2వేల విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేశారని, 1683 వ్యవసాయ కనెక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విద్యుత్ సంస్కరణలు తెచ్చిందని చీఫ్‌విప్ జీవి వివరించారు. సూర్య ఘర్ సోలార్ ప్యానల్ ప్రతి ఇంటిపై ఏర్పాటు చేసుకొని విద్యుత్‌ని ఆదా చేసుకోవాలన్నారు. సోలార్ విద్యుత్‌కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంచి రాయితీలు కల్పించిందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు,మునిసిపల్,విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పీ ఆధ్వర్యంలో కారుమంచి గ్రామంలో కార్డెన్‌సెర్చ్.



శావల్యాపురం,జనవరి13,ప్రభాతవార్త: నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో మండలంలోని కారుమంచి గ్రామంలో పోలీసులు కార్డెన్‌సెర్చ్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ బ్రహ్మయ్య,సిఐలు,ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘర్షణల జోలికి వెళ్తే కఠిన చర్యలు: డీఎస్పీ జగదీష్

గురజాల, జనవరి 13 ప్రభాతవార్త : ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో ఘర్షణల జోలికి వెళ్లి అలజడులు



సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ జగదీష్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని మాదుగులలో నిర్వహించిన కార్డెన్ సెర్చ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి పండుగను జరుపుకోవాలన్నారు. గొడవలకు వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. పండుగకు వేరే ఊర్లకు వెళ్లే వారు తమకు సమాచారం అందిస్తే గృహాల్లో చోరీలు జరగకుండా భద్రత కల్పిస్తామన్నారు. కార్డెన్స్ సెర్చ్‌లో భాగంగా సరైన ధృవీకరణ పత్రాలు లేని బైకులు, మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముగ్గురు సీఐలు, ముగ్గురు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన అన్నదానం

గురజాల, జనవరి 13 ప్రభాతవార్త : పట్టణంలో వేంచేసియున్న శ్రీపాత పాటమ్మ దేవాలయంలో మంగళవారం స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన అన్నదానం నిర్వహించారు. పాశం హనిమిరెడ్డి, వారి



కుటుంబసభ్యులకు అప్పిరెడ్డి, హేమలత, పార్వతి, అనుషరెడ్డిలు ఈ సేవా కార్యక్రమానికి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా విశ్వనాథం, ఉపాధ్యక్షుడు బండి రవి, కొప్పురావూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, జనవరి 13 ప్రభాతవార్త : గురజాల నియోజకవర్గ ప్రజలకు భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలకు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## కారంపూడి యువకుడికి వైబ్రాంట్ ఇండియా పురస్కారం

కారంపూడి, జనవరి 13 ప్రభాతవార్త: పల్నాడు జిల్లాలో ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూ



క్రీడారంగంలో క్రీడాకారులను, విద్యారంగంలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ, తనదైన రీతిలో శిక్షణ ఇస్తున్న కారంపూడి తండాకు చెందిన రమావత్ బాలాజీనాయక్‌ను వైబ్రాంట్ ఇండియా పురస్కారం వరించింది. బాలాజీనాయక్ శిరిగిరిపాడు జడ్పీ హైస్కూలులో టీచర్‌గా పనిచేస్తున్నారు. మొదటినుంచి క్రీడల పట్ల ఆసక్తి ఉన్న బాలాజీనాయక్ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారికి శిక్షణ ఇస్తున్నారు. ఈయన సేవలను గుర్తించిన వైబ్రాంట్ ఇండియా సంస్థ ఈ నెల 24న గోవాలో సీఎం చేతుల మీదుగా బెస్ట్ ఎక్సలెన్స్ ఐకానిక్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ అవార్డును బాలాజీనాయక్ అందుకోనున్నారు. అంతేకాకుండా గతంలో బెంగళూరులో జరిగిన ఫైధియన్ జాతీయ క్రీడలలో మార్షల్ ఆర్ట్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. పిన్న వయసులోనే ఈయనకు ఆత్మరక్షణ స్పోర్ట్స్‌లో డాక్టరేట్ రావడం విశేషం. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ఉపాధ్యాయులు, ఆత్మీయులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీల సందడి



కారంపూడి, జనవరి 13 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ సందర్భంగా కారంపూడి పట్టణంలోని వీర్ల అంకాలమ్మ దేవాలయం ఆవరణలో బుధవారం భోగి పండుగ రోజు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. సంగినేడి ధనుంజయరావు సేవా ట్రస్టు ఆధ్వర్యంలో సంగినేడి బాలకృష్ణ పోటీలను ఏర్పాటు చేశారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు ప్రథమ 15 వేలు, ద్వితీయ, 10 వేలు, తృతయ రూ.5 వేలు బహుమతులు అందజేయనున్నారు. 10 మందికి ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నట్లు బాలకృష్ణ తెలిపారు. మహిళలు ఇంటిని, కుటుంబాన్ని మాత్రమే కాకుండా సంప్రదాయాలను కూడా కాపాడుతున్నారన్నారు. అలాంటి మహిళలను గుర్తించి ప్రోత్సహించడానికే ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



## అభినయ థియేటర్ ట్రస్ట్‌కు స్థలం కేటాయించాలని కలెక్టర్‌కు ఎమ్మెలే వినతి

నరసరావుపేట, జనవరి 13 ప్రభాతవార్త: : నాటక శిక్షణా సంస్థ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లాను కలిసి



వినతిపత్రం సర్పించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ నరసరావుపేట ప్రాంతానికి చెందిన అభినయ థియేటర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నరసరావుపేట ప్రాంతంలో నాటక శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని వినతిపత్రం ఇచ్చామన్నారు. గత 25 సంవత్సరాలుగా అభినయ థియేటర్ ట్రస్ట్ జాతీయస్థాయిలో విశేషమైన సేవలు అందిస్తూ, దేశవ్యాప్తంగా 22 ప్రభుత్వ సంస్థలతో కలిసి పలు భాషల్లో అనేక నాటక ప్రదర్శనలు నిర్వహించిందని తెలిపారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈ సంస్థ పల్నాడు జిల్లాలో నాటక శిక్షణా సంస్థను ఏర్పాటు చేయడం జిల్లాకే గర్వకారణమనిపేర్కొన్నారు. ఈ సంస్థ ద్వారా యువతకు నాటక రంగంలో శిక్షణ అందడంతో పాటు, కళల పట్ల ఆసక్తి పెరుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కళాకారులు ఎదిగే అవకాశం లభిస్తుందని చెప్పారు. నేటి ఆధునిక జీవన శైలిలో కను మరువుతున్న నాటక కళను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సాంస్కృతిక వారసత్వాన్ని రక్షి  ంచడంలో నాటకాలకు విశిష్ట స్థానం ఉందని, అలాంటి కళలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా అభినయ థియేటర్ ట్రస్ట్ చైర్మన్ అభినయ శ్రీనివాసరావు మాట్లాడుతూ, నాటక కళను భావితరాలకు అందించాలనే లక్ష  ్యంతో ట్రస్ట్ చేస్తోందని తెలిపారు. నరసరావుపేటలో నాటక శిక్షణా సంస్థ ఏర్పాటుతో జిల్లా వ్యాప్తంగా యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన తెలిపారు.

## వైసీపీని బలోపేతం చేద్దాం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డా. గోపిరెడ్డి

నరసరావుపేట, జనవరి 13 ప్రభాతవార్త : :వైసీపీలో పదవులు పొందిన వారు పార్టీని బలోపేతం చేసే దిశగా పనిచేయాలని వైసీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. వైసీపీలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న పదవుల పంపిణీ కార్యక్రమం పార్టీ కార్యకర్తలలో నూతన ఉత్సాహాన్ని నింపుతుంది. ఈ సందర్భంగా పదవులు పొందిన వైసీపీ జిల్లా



ఆర్గనైజింగ్ సెక్రెటరీగా యన్నం రాధాకృష్ణ రెడ్డి, వైసీపీ పంచాయతీ రాజ్ విభాగ సెక్రెటరీగా యాదల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా విభాగం సెక్రెటరీగా యన్నం రజనీరెడ్డిలు మంగళవారం వైసీపీ శ్రేణులతో కలిసి ర్యాలీగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. పార్టీని బలోపేతం చేసి, వైఎస్.జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. నరసరావుపేట నియోజకవర్గం వైసీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైసీపీ నాకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## లూథరన్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 40ఏళ్ల తర్వాత కలిసిన 10వ తరగతి విద్యార్థులు

నరసరావుపేట క్రైమ్, జనవరి 13 ప్రభాతవార్త ::స్థానిక లూథరన్ హైస్కూల్ ఆవరణలో మంగళవారం లూథరన్ హైస్కూల్ 1984-85 లో 10వ తరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ



సమ్మేళనం ఉత్సాహంగా జరిగింది. ఈ ఆత్మీయసమావేశానికి తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక వంటి వివిధ దూర ప్రాంతాల నుండి సుమారు 100మంది పూర్వ విద్యార్థులు హాజరై, కార్యక్రమానికి ప్రత్యేక వైభవాన్ని చేకూర్చారు. 40ఏళ్ల తర్వాత కలిసి చదువుకున్న మిత్రులు, మిత్రురాళ్లు ఒకరినొకరు చూసుకుని ఆత్మీయతతో ఆలింగి నం చేసుకుంటూ .... చిన్ననాటి జ్ఞాపకాలను తలచుకున్నారు. బాల్యస్మృతులు, తరగతి గదుల అనుభవాలు, గురువుల మాటలు, స్కూల్ రోజుల ముచ్చట్లతో సభా ప్రాంగణాన్ని నిండుతనాన్ని తెచ్చాయి. కుటుంబ సభ్యులతో కలిసి మిత్రులు పాల్గొనడంతో సభా ప్రాంగణం ఆనందం, సంతోషాలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. కార్యక్రమంలో అప్పట్లో వారికి చదువు చెప్పిన గురువులు సల్మాన్, భాస్కరరావు, ప్రభుదాసు, టీచర్ పద్మావతి పాల్గొని తమ అనుభవాలను పంచుకొని, పూర్వ విద్యార్థులను ఆశీర్వదించి వారి ఆనందాన్ని రెట్టింపు చేశారు. ఈ సందర్భంగా గురువులను పూలమాలలు, దుశ్శాల్వాలతో ఘనంగా సత్కరించారు.ఇటువంటి ఆత్మీయ సమావేశాలను ప్రతి ఏటా నిర్వహిస్తూ, స్నేహ బంధాలను మరింత బలపరుచుకోవాలని అందరూ ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నారు.

### ముస్లిం ఖబరస్తాన్ లో మౌలిక వసతులకు కృషి చేస్తా: ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట టౌన్, జనవరి 13 ప్రభాతవార్త: : ముస్లిం ఖబరస్తాన్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. పట్టణంలోని ముస్లిం



ఖబరస్తాన్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఖబరస్తాన్ పరిసర ప్రాంతాలను సందర్శించి అక్కడ మౌలిక వసతులు సరిగా లేకపోవడం గమనించారు. ముఖ్యంగా ఖబరస్తాన్‌లో సరిపడా లైటింగ్ సదుపాయం లేకపోవడం, పారిశుధ్య లోపాలు, చెత్త పేరుకుపోవడం, వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వంటి సమస్యలను ముస్లిం సోదరులు ఎమ్మెల్యేకు వివరించారు. అలాగే రాత్రి సమయంలో అంత్యక్రియలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ, ఖబరస్తాన్‌లో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. లైట్స్ ఏర్పాటు, పారిశుద్ధ్య పనులు, నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం వంటి అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించి తక్షణ చర్యలు తీసుకుంటానని తెలిపారు. ముస్లిం ఖబరస్తాన్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి,పనులు త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్రాంతి, స్థానిక ముస్లిం పెద్దలు, కూటమి

## డిజి లక్ష్మి ఆన్‌లైన్ సేవలు ప్రారంభించిన కలెక్టర్ కృత్తిక శుక్ల, ఎమ్మెల్యే

నరసరావుపేట, జనవరి 13 ప్రభాత వార్త:: నరసరావుపేటలోని వరవకట్ట ప్రాంతంలో మంగళవారం మెప్మా ఆధ్వర్యంలో డిజి లక్ష్మి  ్మ ఆన్‌లైన్ సేవలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరై రిబ్బన్ కట్ చేసి సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఈ ఆన్‌లైన్ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబన దిశగా మెప్మా తీసుకుంటున్న ఈ చర్య అభినందనీయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



అరవింద బాబు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ఒక మహిళను పారిశ్రామిక వేత్తగా తయారు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష  ్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్థిక ఆసరా కల్పించడంతో పాటు ప్రజలకు బ్యాంకింగ్, ప్రభుత్వ సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష  ్యంతో డీజీ లక్ష్మీ  ్మ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డిగ్రీ చదువుకున్న స్వయం సహాయక సంఘాల మహిళలకు డీజీ లక్ష్మీ  ్మ పేరుతో ఆన్లైన్ సేవా కేంద్రాలు నిర్వహించే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. దీనివల్ల మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ మురళి, రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కపలవాయి విజయ్ కుమార్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు షేక్. అఖిల, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు అరుణ, వాసిరెడ్డి రవి, పోకా శ్రీనివాసరావు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు తీరు అన్యాయం : ఎంఐఎం

రొంపిచర్ల,జనవరి 13 ప్రభాతవార్త :: ముఖ్యమంత్రి చంద్రబాబు తీరు అత్త సొమ్ము అల్లుడు దానం అన్నచందంగా ఉందని ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మోలాలి విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజల సొమ్ముతో దాదాపు 1750 కోట్ల రూపాయలతో విగిళి విగ్రహం ఏర్పాటు చేయడం దారుణ మన్నారు.రాష్ట్రంలో 10 వైద్య కళాశాలలకు 1500 కోట్లు లేవని ప్రయివేట్ పరం చేయడానికి చూసిన చంద్రబాబు 1750 కోట్లతో మామ విగ్రహం కట్టాలను కోడం చూస్తా ఉంటే వెన్నుపోటు పొడిచినందుకు కృతజ్ఞతభావం చూపిస్తున్నరనీ మోలాలి అన్నారు.ఓ పక్క మొదటి విడత రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు న్యాయం జరగలేదన్నారు.రెండో విడత భూ సేకరణ అంటూ రాజధాని రైతులకు పరిహారం ఇవ్వడానికి నిధులులేవు అంటూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తుంటే భయమేస్తుందనీ మాట్లాడిన చంద్రబాబు ఇప్పుడు మామ గారి విగ్రహానికి అన్నీ వందలకోట్లు ఖర్చు చేయడానికి నిధులు ఎక్కడివో ప్రజలకు తెలపాలన్నారు. కట్టుకోండి ఎవరికి అభ్యంతరం లేదు కాకపోతే సొంతనిధులతో ఒకటి కాదు 10 విగ్రహాలు కట్టుకోవాలనీ పేర్కొన్నారు.ప్రజలు కట్టే పన్నులతో కాదని మోలాలి సూచించారు.

## ఓడరేవు నకరికల్లు రహదారి కోసం కలెక్టర్ స్థల పరిశీలన

నరసరావుపేట,జనవరి 13 ప్రభాతవార్త ::పల్నాడు జిల్లాలోని నకరికల్ చీరాల ఓడరేవు వరకు రోడ్డు నిర్మాణం కోసం 167/ ఏ రహదారిని నరసరావుపేట మండల పరిధిలోని రావిపాడు గ్రామం వద్ద స్థలన్ని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పరిశీలించారు. నరసరావుపేట పరిధిలోని రావిపాడు వద్ద నుండి



రైతుల పంట పొలాలలో నుంచి వెళుతున్న దృష్ట్యా, అక్కడి రైతులు పరిహారం విషయంలో అడ్డంకులు సృష్టిండంతో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మంగళవారం పరిశీలించారు. రావిపాడు వద్ద మ్యాప్ ప్రకారం 167/ ఏ ఎంత పొలం పోతుంది ఆరా తీశారు. ఎంతమంది రైతులు ఉన్నారు, ఏ ఏ సర్వే నెంబర్లలో ఎంత పొలం పోతుందన్న విషయాన్ని ఆర్డీవో మధులత, తహశీల్దార్ వేణుగోపాల్ లను అడిగి తెలుసుకున్నారు. మ్యాప్ లో ఉన్న ప్రకారం ఏయే సర్వే నెంబర్లకు సంబంధించిన పొలం పోతుందనే విషయంపై ఆర్డిఓ మధులత, తాహశీల్దార్ల వేణుగోపాల్ ద్వారా వివరాలు సేకరించారు. సర్వేయర్లు, వీఆర్వో లు ఈ ప్రాంతంలో ఎంత పొలం పోతుందనే విషయం, పోయిన పొలానికి సంబంధించిన సర్వే నంబర్లు ఎన్ని ఉన్నాయనే సమచారం తెలుసుకున్నారు. సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఎంత ధర ఉంది అనే వాటిపై విపులంగా వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గుండాల రాకేష్



రొంపిచర్ల, జనవరి 13 ప్రభాతవార్త ::ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నరసరావుపేటకు చెందిన ప్రముఖ కవి గుండాల రాకేష్ ను నియమించడం జరిగింది. కాగా శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ నుంచి నియామక ఉత్తర్వులను గుండాల రాకేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా గుండాల రాకేష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తెలుగు వెలుగుల పరిమళాలను వెదజల్లుతూ, ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా కాక కువైట్, దుబాయ్, మలేషియా, అమెరికా వంటి దేశాలలో అంతర్జాతీయంగా తెలుగు భాషాభివృద్ధికి అమూల్యమైన సేవలు అందిస్తున్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కు, జాతీయ అధ్యక్షులు జి. ఈశ్వరి భూషణంకి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

## కోడి పందాల ఏర్పాట్లపై డ్రోన్ నిఘా...

యడ్లపాడు, జనవరి 13, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండవీడు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో నిర్వహించేందుకు సిద్ధం చేసిన కోడి పందాల ఏర్పాట్లను గుర్తించి పూర్తిగా ధ్వంసం చేసినట్లు ఎస్సై టి శివరామకృష్ణ తెలిపారు. చిలకలూరిపేట రూరల్ సిఐ సుబ్బానాయుడు ఆదేశాల మేరకు అనుమానిత ప్రాంతాలలో డ్రోన్ ద్వారా గస్తీ నిర్వహిస్తుండగా కొంతమంది వ్యక్తులు కోడి పందాలు నిర్వహించేందుకు అటవీ ప్రాంతంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు గుర్తించబడిందని, వెంటనే స్పందించిన



సంఘటనా స్థలానికి చేరుకుని, అక్కడ ఏర్పాటు చేసిన పందాల వేదికలు, ఇతర సామగ్రిని తొలగించి ధ్వంసం చేయడం జరిగిందన్నారు. కోడి పందాలు నిర్వహిం చడం చట్ట విరుద్ధం కాగా, అటవీ ప్రాంతాల్లో ఇటువంటి కార్యకలాపాలు చేపట్టడం వల్ల పర్యావరణానికి, వన్యప్రాణులకు తీవ్ర హాని కలుగుతుందన్నారు. అంతేకాకుండా జూదానికి సంబంధించిన ఈ చర్యలు ప్రజల్లో అసాంఘిక కార్యకలాపాలకు దారి తీసి శాంతి భద్రతలకు ముప్పుగా మారే అవకాశం ఉంది. ఈ సందర్భంగా సార్వత్రిక ప్రజలకు మరియు గ్రామస్తులకు కఠిన హెచ్చరిక చేయడమైనదన్నారు. కోడి పందాలు నిర్వహించినా, నిర్వహించేందుకు సహకరించినా,పందాలకు స్థలం కల్పించినా,జూదానికి సంబంధించిన ఏర్పాట్లలో పాల్గొన్నా,సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చట్ట ప్రకారం శిక్ష విధించబడుతుంది. భవిష్యత్తులో కూడా కొండవీడు రిజర్వ్ ఫారెస్ట్‌తో పాటు మండల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై పోలీసు శాఖ కఠిన నిఘా కొనసాగిస్తుందని స్పష్టం చేయడమైనదన్నారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి, ఏవైనా అక్రమ కార్యకలాపాల సమాచారం ఉంటే వెంటనే తెలియజేయాలని కోరడమైనదన్నారు.

# 'చరిత్ర పుటల్లో చెరగని ముద్ర ..చంద్రయ్య త్యాగం'

వెల్దుర్తి, జనవరి 13 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ నాలుగు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానంలో తోట చంద్రయ్య ప్రాణత్యాగం ఎన్నటికీ మరువలేనిదని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



కొనియాడారు. మంగళవారం వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామం జరిగిన చంద్రయ్య 4వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు



వేసి ఎమ్మెల్యే నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కోసం చేసిన సేవలను, ఎదుర్కొన్న పోరాటాలను గుర్తు చేసుకున్నారు. చంద్రయ్య ఒక త్యాగశీలి, ప్రాణాలు తీస్తారని తెలిసినా భయపడకుండా, చివరిర శ్వాస వరకు చంద్రబాబునాయుడు నామస్మరణ చేస్తూనే కన్నుమూశారని భావోద్వేగంతో జూలకంటి ప్రసంగించారు. చంద్రయ్య కుటుంబానికి, ఆయన ఆశయాలకు పార్టీ ఎప్పుడూ రుణపడి ఉంటుందని, పార్టీ శ్రేణులు ఆయన కుటుంబానికి అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని చంద్రయ్యకు నివాళులర్పించారు.

# బాపట్ల జిల్లా వార్త



## భూ సర్వే రికార్డులు సక్రమంగా ఉండాలి

**నగరం,జనవరి13,ప్రభాతవార్త:** భూసర్వే రికార్డులు సక్రమంగా ఉండాలని బాపట్ల జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు.మంగళవారం నగరం తహశీల్దార్ కార్యలయాన్ని అకస్మిక తనిఖీ నిర్వహించారు.భూసర్వే రికార్డులను ,పాస్‌పుస్తకాలపరిశీలించారు.ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రికార్డు ఖచ్చితంగా ఉండాలన్నరు.అధికారులకు పలు సూచనలు ,సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎన్.రామలక్మీ,తహశీల్దార్ జి.నాంచారయ్య ,డిప్యూటి తహశీల్దార్ ఎన్ .సత్యనారాయణ,అదికారులు తదితరులు పాల్గోన్నారు.



## అవగాహన..లో స్వామివివేకానంద జయంతి

**గుంటూరు కల్చరల్,జనవరి 13,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో రచయిత్రి,విశ్లేషకులు ఎ.వి.కె.సుజాత మాట్లాడుతూ 39ఏళ్ళ వయస్సులోనే చనిపోయిన స్వామి వివేకానంద తనజ్ఞానంతో యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేసిన మేధావిగా పేరోందారన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద దేశభక్తుడే కాదు,ధ్యానసిద్ధుడు,కర్మయోగే కాదు,కఠోరసాధకుడు కూడా అన్నారు.జయంతి కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ ముప్పాళ్ళ ప్రసాదరావు,న్యాయవాది అవధానుల హరి,ఇంజనీర్ ఎ.సదాశివమ్ తదితరులు వివేకానంద జీవితంలో సాధించిన విజయాల గురించి తెలియజేశారు.




## ముఖ్యమంత్రి సహాయ నిధితో ప్రయోజనం : ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

**భట్టి ప్రోలు(రేపల్లె), జనవరి 13, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి కింద భట్టిప్రోలు మండలానికి చెందిన 16 మందికి రూ.5 లక్షల 83 వేల 143 లబ్ధి చేకూరిందని వేమూరు నియోజకవర్గ శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు తెలిపారు.అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందినందున వారికి వైద్య ఖర్చుల కింద సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశామని ఆయన వెల్లడించారు. భట్టి ప్రోలుకు చెందిన బి.సుబ్బారావుకు రూ.85,482, కె.శ్రీనివాసరావుకు రూ.51,739, కె.బాల రామకృష్ణకు రూ.40,350,సిహెచ్.చిన్మయికి రూ.20 వేలు,ఎస్‌వై వెంకట్‌కు రూ.18,895, పల్లెకోన గ్రామానికి చెందిన జి.ఉషారాణికి రూ.32,114,బనాల ఉషారాణికి రూ.20 వేలు,గొరిగపూడికి చెందిన జి.అనూషకు రూ.25,655,వి.వెంకటేశ్వరమ్మకు రూ.20,464, పెదలంకకు చెందిన వి.లక్ష్మీనరసమ్మకు రూ.65 వేలు,పెదపూడికి చెందిన రూ.విఘ్నేశ్వరమ్మకు రూ.20 వేలు ,ఐలవరంకు చెందిన జె.బి.ఎల్.వరప్రసాదరావుకు రూ.81 వేలు,డి.రాజ్యలక్ష్మికి రూ.20 వేలు,కె.నిరజ్జిరామ్‌కు రూ.20 వేలు,ఓలేరు గ్రామానికి చెందిన డి.ఉమామహేశ్వం రావుకు రూ.42,444, జి.సుధకు రూ.20 వేలు వంతున సిఎం సహాయనిధి చెక్కులను అందజేసినట్లు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,భట్టి ప్రోలు మండలానికి చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.



## కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు : డిఎస్పీ శ్రీనివాసరావు

**రేపల్లె, జనవరి 13, ప్రభాతవార్త:** చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో భాగంగా కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రేపల్లె డిఎస్పీ ఆవుల శ్రీనివాసరావు హెచ్చరించారు.మంగళవారం రేపల్లె పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని అడ్డుపెట్టుకుని కోడి పందేలు,గుండాట,పేకాట తదితర జూద క్రీడలను నిర్వహించే వారిపై, వాటిలో పాల్గొనే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.సంక్రాంతి పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వాహనాలపై రహదారి ప్రయాణం చేసే వారు విధిగా హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఆయన ఆదేశించారు.మద్యం సేవించి వాహనాలను డ్రైవ్ చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ఎవరైనా ఇంటిని వదలి దూర ప్రాంతాలకు వెళ్ళిరావాల్సి వస్తే ముందుగా పోలీస్ స్టేషన్‌లో తెలియజేస్తే వారి నివాసాల వద్ద పోలీస్ శాఖ పరంగా గస్తీ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.ఈ విధానం ద్వారా దొంగతనాలను అరికట్టవచ్చునని ప్రజల ఆస్తులకు ఎటువంటి నష్టం కలుగదని డిఎస్పీ శ్రీనివాసరావు వివరించారు.



## ఆపదలో ఉన్నవారిని ఆదుకోవటం కనీస ధర్మం

**నిజాంపట్నం, జనవరి 13, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటం మానవ కనీస ధర్మమని తెలుగు యువత రేపల్లె నియోజకవర్గ అధ్యక్షుడు కొలసాని రాము అన్నారు. మంగళవారం మండలంలోని గరువు పాలెం పంచాయితీ కొత్తకూచిన పూడిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతరులకు సహాయం చేయటంలో ఆనందం, మానసిక తృప్తి ఉంటుంద న్నారు. అనంతరం అకాల మరణం చెందిన వీరంకి హైమావతి కుటుంబానికి, అనారోగ్యంతో బాధపడుతున్న పీట శ్రీనివాసరావ ్ర ులను పలుకరించి ఆర్థిక సహాయం అందజేశారు. ఎస్‌సి కాలనీలో జరుగుతున్న జనవరి పండుగలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అరవ వెంకటేశ్వరరావు, నల్లపాటి ఎల్లయ్య, బెల్లంకొండ చిరంజీవి, ఉప్పాల జాని, అరవ బుల్లయ్య, గాదె కుటుంబరావు, మద్దిరాల సంజీవ, గ్రామపెద్దలు తదితరులుపాల్గొన్నారు.



## ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలి : సిఐ దివాకర్

**రేపల్లె, జనవరి 13, ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలకు మాత్రమే మద్యం విక్రయాలు జరగాలని రేపల్లె ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ సిఐ ఆర్.దివాకర్ అన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి రోజులలో మద్యం దుకాణాలు సమయపాలన పాటిస్తాయని చెప్పారు.నిబంధనలకు విరుద్ధంగా రేపల్లె ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఎన్‌డిపి,సారా,గంజా విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఇలాంటి సమాచారాన్ని ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.మద్యం సీసాకు పది రూపాయలు మాత్రమే పెరిగిందని ఆయన తెలిపారు.ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వినియోగ దారులు 14405 నెంబరుకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునన్నారు .రేపల్లె సర్కిల్ పరిధిలో 14 వైన్ షాపులు,2 బార్లు ఉన్నాయని దివాకర్ చెప్పారు.అనుమతి కలిగిన గదులలో మద్యం సేవించ వచ్చునని చెప్పారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరా దన్నారు.ప్రతి వైన్ షాపుకు రూ.7.5 లక్షలు వంతున మూడు కిస్తీలలో ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందన్నారు. డిసెంబరు నాటికి రూ.7.25 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయని ఆయన తెలిపారు.ఈ జనవరి నెలలో అదనంగా 10 శాతం విక్రయాలు పెరుగుతాయని భావిస్తున్నా మన్నారు.డిసెంబరు నెల వరకు బెల్ట్‌షాపులకు సంబంధించి 49 కేసులు నమోదు చేశామని ఆయన వివరించారు. గుడ్డికాయలంకలో నవోదయ కార్యక్రమం ద్వారా సి కేటగిరీ కింద సారా లేకుండా చర్యలు తీసుకున్నా మని తెలిపారు.సారా తయారీదారు లలో పరివర్తన వచ్చే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించి సత్ఫలితాలు సాధించామన్నారు. వీరికి ఉపాధి మార్గాలను చూపెం దుకు రూపొందించిన జాబితాను జిల్లా కలెక్టర్ కోరిన మీదట నివేదించామని ఆయన చెప్పారు. గతంలో కొందరికి ఉపాధి అవకాశాలు కల్పించామని ఇంకా ఐదుగురికి రుణాలు మంజూరు చేయించేందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ఆర్.దివాకర్ వెల్లడించారు.గుడ్డి కాయలంకలో సారా నిషేధంపై పంచాయతీ తీర్మానం చేయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రేపల్లె ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ తరపున ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలను సిఐ దివాకర్ తెలియజేశారు.



## ప్రశాంత్ రాజుకు నేతల ఘన నివాళులు

**బాపట్ల,జనవరి13,ప్రభాతవార్త:** విశాలాంధ్ర బాపట్ల జిల్లా బ్యూరో రిపోర్టర్ ప్రశాంత్ రాజు రోడ్డు ప్రమాదంలో మంగళవారం అకాల మరణం చెందడం పట్ల పలువురు రాజకీయ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ప్రశాంత రాజు బాపట్ల నుంచి తన స్వగృహం ఉమ్మారెడ్డి నగర్ కు ద్విచక్రవాహనం పై వెలుతుండగా వెనుకనుంచి వేగంగా వస్తున్న లారీ ఆయన ప్రయానిస్తున్న ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీ కొట్టింది.ఈ సంఘటనలో ప్రశాంత రాజు తలకు తీవ్రగాయాలు అయ్యాయి.విషయం తెలుసుకున్న స్థానికులు 108 ద్వారా చికిత్స నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు.మెరుగైన చికిత్స నిమితం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు రిఫర్ చేశారు.క్షతగాత్రుడు ప్రశాంత రాజును గుంటూరు తరలిస్తుంగా బాపట్ల శివారుకు ప్రాంతానికి చేరుకునే లోపు మృతి చెందినట్లు బందువులు తెలిపారు. మృదుస్వభావి,మంచి వ్యక్తి,అందరిని అప్యాంగా పలకరించే వ్యక్తి ప్రమాదంలో మృతి చెందటం పలువురుని అచ్చర్యానికి గురి చేసింది,బాపట్ల ఏరియా వైద్యశాలలో పోస్టుమార్టమ్ అనంతరం ఆయన పార్థీవ దేహాన్ని పత్రికా సోదరులు, బందువులు పట్టణంలో ఊరేగింపుగా తీసుకుని స్వగ్రామానికి చేరుకున్నారు. ఆయన పార్దేవ దేహానికి ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ, భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రశాంత్ రాజు అకాల మరణం కేవలం ఒక జర్నలిస్టు మరణం మాత్రమే కాదని, అది బాపట్ల జిల్లా ప్రజల గొంతుక మూగబోవడ మేనని వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చేందుకు ఆయన నిరంతరం కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ప్రశాంత్ రాజు ఎప్పుడూ తన కలం ద్వారా సామాన్యుల సమస్యలనే ప్రధాన అజెండాగా మార్చుకున్నారని, ఆయన రాసిన ఎన్నో కథనాలు బాపట్ల పరిసర ప్రాంతాల్లో అధికారుల కళ్లు తెరిపించాయని కొనియాడారు. నేటి కాలంలో నిష్పాక్షికంగా వార్తలను అందించే జర్నలిస్టులు అరుదుగా మారారని, అలాంటి వారిలో ప్రశాంత్ రాజు ఒకరని, ఆయన అక్షర క్రమశిక్షణను తూచా తప్పకుండా పాటించిన సీనియర్ జర్నలిస్టుగా గుర్తింపు పొందారన్నారు.



## చేనేత పరిశ్రమ సంక్షేమానికి రూ.27 వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలి

**భట్టిప్రోలు(రేపల్లె), జనవరి 13, ప్రభాతవార్త:** చేనేత పరిశ్రమ సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.25 వేల కోట్లు,రా ష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లు కేటాయించాలని చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు గొట్టుముక్కల బాలాజీ మర్రివాడ వెంకటరావు,మురుగుడు సత్య నారాయణలు డిమాండ్ చేశారు.మంగళవారం భట్టిప్రోలులోని ఎఐటియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ చేనేత కార్మికులకు నేతన్న భరోసా కింద సంవత్సరానికి రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేయా లన్నారు.ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఉపాధి కోల్పోయిన మత్స్యకారుల మాదిరిగా చేనేత కార్మికులకు రూ.10 వేలు వంతున ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు.చేనేత సహకార సంఘాలకు తక్షణమే పాలకవర్గ ఎన్నికలు నిర్వహించి చేనేత సహకార సంఘాల రుణాలపై పావలా వడ్డీ పథకాన్ని పునరుద్ధరించాలని వారు విజ్ఞప్తి చేశారు.చేనేత కార్మిక కుటుంబాలకు మూడు సెంట్లు నివేశన స్థలాన్ని మంజూరు చేసి ఇంటి నిర్మాణాన్ని ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 22వ తేదీ మంగళగిరిలోని నేతన్నల విగ్రహం వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.ఈ ధర్నాలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని బాలాజీ, వెంకటరావు ,సత్యనారాయణలు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘాల నాయకులు బట్టు నాగమల్లేశ్వరరావు, కొడాలి రామకోటేశ్వర రావు,దీపాల సత్య నారాయణ,కౌతరపు పార్థసారథి,కె.వీరమోహనరావు తదితరులు పాల్గొన్నారు.



## రంగవల్లులతో సంక్రాంతి శోభ

**భట్టి ప్రోలు(రేపల్లె), జనవరి 13, ప్రభాతవార్త:** స్థానిక కాపు యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలతో సంక్రాంతి విశిష్టత వెలుగుచూసింది.మహిళలు తీర్చిదిద్దిన రంగు రంగుల ముగ్గులు వీక్షకులను అలరించాయి.సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా పోటీలను నిర్వహించడం ఉత్సాహంతో మహిళలు పాల్గొని ప్రతిభ చూపటం ప్రశంసనీయమని ఎంపిడిఓ ఎస్.వెంకటరమణ,డిప్యూటీ తహశీల్దార్ శాంతలక్ష్మి అన్నారు.పోటీలలో రామిశెట్టి భవానీ ప్రథమ బహుమతి,ఎర్రంశెట్టి ప్రత్యూష ద్వితీయ బహుమతి,రామిశెట్టి సంధ్యారాణి తృతీయ బహుమతి,కుంచే లక్ష్మీ సరోజ 4వ బహుమతిని సాధించారు.మిగిలిన వారికి ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీల నిర్వాహకుడు మురుమళ్ళ సత్యనారాయణ,ఎర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, పావని,కుంచే వెంకటేశ్వరరావు,ఎర్రంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందజేత

**భట్టి ప్రోలు(రేపల్లె), జనవరి 13, ప్రభాతవార్త:** భట్టిప్రోలు కుమ్మరగుంట వీధిలో మంగళవారం 16వ వార్డుకు చెందిన పద్మశాలీయ యువజన సంఘం తరపున వార్డు సభ్యుడు వంగర వీరయ్య,కౌతరపు శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.ప్రథమ స్థానంలో నిలిచిన కలపాల మానసకు రూ.3 వేలు విలువచేసే గిఫ్ట్‌ను టిడిపి నాయకుడు జి.భావనారాయణ అందజేశారు.ద్వితీయ స్థానంలో నిలిచిన జి.విద్యారాణికి రూ.2 వేలు విలువ చేసే బహుమతిని బి.శంకర్ అందజేశారు.తృతీయ స్థానంలో నిలిచిన తిరువీధుల జ్యోతికి రూ.1000 విలువ చేసే బహుమతిని కౌతరపు పిచ్చియ్య శాస్త్రి పంపిణీ చేశారు.4,5 స్థానాలలో నిలిచిన జొన్నాదుల పద్మజ,వంగర జయశ్రీలకు బహుమతులను అందజేశారు.కౌతరపు భాస్కర్ కేటాయించిన 30 బహుమతులను కన్సోలేషన్ బహుమతులుగా అందజేశారు.



## బిజెపి మహిళామోర్చా ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు,ఆటలు పోటీలు

**తెనాలి టౌన్ జనవరి13 (ప్రభాతవార్త):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశం మేరకు రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషిత రాజు ఆదేశంతో,గుంటూరు జిల్లా భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు సూచనల మేరకు,భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా తెనాలి శాఖ ఆధ్వర్యంలో,మన వికసిప్ భారత్ లక్ష్యముగా, పట్టణంలోని, గంగానమ్మ పేటలోనిర్వహించిన సంక్రాంతి సంబరాలు లో భాగంగా,బిజెపి జిల్లా మహిళా కమిటీ మెంబర్ మల్లపరాజు కనకదుర్గ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలో పాల్గొని గెలిచిన విజేతలకు ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు, మరియు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గంగానమ్మపేట పాత శివాలయం కార్యనిర్వాహణాధికారి, వి.రమణకుమారి చేతుల మీదగా బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కనకదుర్గ,మహిళ సీనియర్ గాన కళావతి, టి.రేణుక, వై. కళ్యాణి మరియు బిజెపి మూడో మండలం వెస్ట్ అధ్యక్షులు ఎర్రంరాజు సందీప్ రాజు, రెండో మండలం అధ్యక్షుడు గోళ్ళ దేవరాజు మరియు బిజెపి సీనియర్ నాయకులు సికా రవీంద్ర, దురు వీరయ్య, దుద్దుకూరు హనుమంతరావు, కడియాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి

**నగరం,జనవరి13,ప్రభాతవార్త:** మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అధికారి మండల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.అనంతరం వివిధ శాఖల పనితీరు,సంక్షేమ పథకాలు పై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బొర్రా శ్రీనివాసరావు,మండల స్థాయి అధికారులు,సర్పంచులు ,ఎంపీటీసీ నెంబర్లు తదితరులు పాల్గోన్నారు.



## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గులపోటీలు

### విజేతలకు ఆలపాటి మాధవి బహుమతులు పంపిణీ

**తెనాలి మున్సిపాలిటీ జనవరి13,(ప్రభాతవార్త):** మహిళల ప్రత్యేకతను తెలియపరిచే పండుగ సంక్రాంతి అని,మహిళలు మరింత ముందడుగు వేసి సమాజంలో దేనికి తక్కువ కాదు అని ప్రతి విషయంలో విజయం సాధించాలని, తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, శాసనమండలి సభ్యులు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ సతీమణి ఆలపాటి మాధవి పేర్కొన్నారు.మంగళవారం తెనాలినియోజకవర్గ తెలుగుమహిళల సారధ్యంలో స్థానిక ఎన్వీఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సంక్రాంతి సంబరాలు మరియు ముగ్గులపోటీలు,అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలపాటి మాధవి,నన్నపనేని రాజ కుమారి హాజరయ్యారు.ఈ పోటీల్లో సుమారు 150 మంది పాల్గొన్నారు.మొదటి బహుమతి విజేత భాను ప్రతిమకు 5,116/నగదు, చీర,సారే,జ్ఞాపిక రెండవ బహుమతి విజేత జాహ్నవి కి 3,116/ నగదు,చీర సారే,జ్ఞాపిక మూడవ బహుమతి విజేత సోనియా కు 1116/ నగదు,చీర సారే, జ్ఞాపిక మరో 5 కన్సోలేషన్ బహుమతులు ఆలపాటి,మాధవి,నన్నపనేని రాజకుమారి చేతుల మీదుగా అందించారు.నియోజకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు పరుచూరి రమ్య,పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు దేవినేని రమాదేవి,తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి గుమ్మడి భావన,నియోజకవర్గ అంగన్వాడీ అధ్యక్షురాలు కొండా రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళలు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## ఏపి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**తెనాలి టౌన్ జనవరి13(ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఈ కన్వెన్షన్ ఫంక్షన్ హాలులో ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షులు అంబటి శ్యామ్ సాగర్ అధ్యక్షతన జరిగిన వేడుకలలో సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్,మార్తా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత యనముల ఈశ్వర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ సంక్రాంతి అని, నూతన సంవత్సరంలో ఫెడరేషన్ సభ్యులంతా సమిష్టిగా వేడుకలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. ప్రస్తుత అధునాతన సాంకేతిక ప్రపంచంతో పాటు పోటీ పడాల్సిన ఆవశ్యకత ప్రాత్రికేయులపై ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈశ్వర్ మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే మీడియా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తుందని, తెనాలిలో అదే స్ఫూర్తితో ఫెడరేషన్ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఫెడరేషన్ భవిష్యత్ కార్యాచరణకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ తెనాలి కార్యదర్శి అచ్యుత సాంబశివరావు, మాజీ అధ్యక్షులు ఎం రవికుమార్, డి కోటేశ్వరరావు, ఎస్ఎస్ జహీర్, జి ప్రభాకరరావు, డి రమేష్, షణ్ముఖేశ్వరరావు, పి పున్నయ్య, ఎన్ జె శామ్యుల్, వి లక్ష్మణరావు, వి నాయుడు, డి వెంకటేశ్వరరావు, డి నాగరాజు, కరేటి సాంబశివరావు, పి శ్రీనివాసరావు, ఎం మల్లేశ్వరరావు, పి మధు, సిహెచ్ మణి కుమార్, జె వెంకట సిద్ధార్థ, కె నాగరాజు, ఎం సుబ్బారావు, వి భూషణం, ఎం తిరుమలేశ్వరరావు, ఎస్ సుభాష్, ఎం శ్రీకాంత్, ఎ సంజయ్ పాల్గొన్నారు.




## తెలుగు జాతి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ : ఎమ్మెల్యే ఆనందబాబు

**వేమూరు జనవరి 13 (ప్రభాతవార్త) :** తెలుగు జాతి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత వాతావరణంలో అంగరంగ వైభవంగా ప్రతి కుటుంబం సంక్రాంతి వేడుకలు జరుపుకుంటారన్నారు. మారుతున్న కాలానుగుణంగా సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోతున్నాయని, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వేమూరులో ఏర్పాటు చేసి సంక్రాంతి సంబరాలు సంప్రదాయాలను ఉట్టిపడే రీతిలో నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా చావలి రోడ్డు నుండి ఎడ్ల బండిపై ఊరేగింపుగా పురవేదిక వరకు తోడుకుని వచ్చారు. అనంతరం నిర్వహించిన ముగ్గుల పోటీలను తిలకించారు. సంక్రాంతి సంబరాలు సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, మండల పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, వైస్ ఛైర్మన్ అమ్మిశెట్టి కిషోర్, తూనుగుంట్ల సాయిబాబా, దొప్పలపూడి సుధాకర్, శివారెడ్డి, గొట్టిపాటి నరహరి, మన్నే పసి, తదితరులు పాల్గొన్నారు.





# జూద, జంతు హింస నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

### -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

**పొన్నూరు, జనవరి 13, ప్రభాతవార్త:** జూద, జంతు హింస నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని తహశీల్దార్, మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ మహమ్మద్ జియావుల్ హక్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కోడి పందాలు



జరగకుండా చట్టాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జూద, జంతు హింస నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ఆదేశించిందన్నారు. కోడి పందాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో నిబంధనలను కఠినంగా అమలు చేయాలన్నారు. అసవరమైన ఆయా ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేయాలన్నారు. అవసరమైన చోట సెక్షన్-144నిర్వహించేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. కోడి పందాలు నిర్వహించేందుకు ఎవరైనా స్థలాన్ని, స్థావరాన్ని ఇచ్చినట్లయితే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు, జూదం, తదితర అసాంఘిక కార్యక్రమాలలో నగదును తక్షణమే సీజ్ చేయాలన్నారు. మండలస్థాయితో తహశీల్దార్, ఎంపిడిఓ, స్టేషన్ హౌస్ ఆఫీసర్, పశు వైద్యాధికారి బృందంగా ఉంటారన్నారు. గ్రామస్థాయిలో కూడా విఆర్వో, పంచాయితీ కార్యదర్శి, మహిళా పోలీసు బృందంగా ఉంటారన్నారు. 24గంటలు అందుబాటులో ఉండాలన్నారు. కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందిన వెంటనే సంబంధిత ప్రాంతానికి వెళ్ళి సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, ములుకుదురు పశువైద్యాధికారి డాక్టర్ షేక్ యాస్మిన్,రూరల్ ఎఎస్సై పురుషోత్తపట్నం సుబ్రహ్మణ్య శివకుమార్, అర్బన్ హెడ్ కానిస్టేబుల్ ఎన్‌జె మోహనరావు తదితరులున్నారు.

# నిర్మల ఫార్మసీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

మంగళగిరి నగర పరిధిలోని ఆత్మకూరు నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పంట పండుగ, ఆనందం, సంప్రదాయం అనే థీమ్‌తో ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల చీఫ్ ప్యాట్రన్ రేవ్. డా. సిస్టర్ యు. శౌరీలు సీఎస్‌ఏ, అధ్యక్షులు, సెక్రటరీ, కరస్పాండెంట్ రేవ్. సిస్టర్ జి. నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డా. బి. పాముల రెడ్డి, విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు యువతలో సాంస్కృతిక విలువలు, ఐక్యత మరియు ఆనందాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాలు పేరిట జానపద నృత్యాలు, రంగోలి పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ వస్త్రధారణతో విద్యార్థులు కళాశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంతో నింపారు.ఈ కార్యక్రమాలకు సహ సమన్వయకర్తలుగా జి. సాయి శ్రీలక్ష్మి, లక్ష్మీ శాంతలు వ్యవహరించారు. అధ్యాపకులు, విద్యార్థులు సమన్వయంతో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.ఈ పోటీలో విద్యార్థులు గ్రామీణ జీవనం, పండుగ ఆనందం, సంప్రదాయాలను ప్రతిబింబించే చిత్రాలతో తమ సృజనాత్మకతను



ప్రదర్శించారు. కార్యక్రమంలో భాగంగా గాలిపటాల తయారీ పోటీ నిర్వహించగా, విద్యార్థులు వినూత్న ఆలోచనలతో ఆకర్షణీయమైన గాలిపటాలను తయారు చేశారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా క్యాథలిక్ యూనివర్సిటీ ఫెడరేషన్ సమన్వయకర్తలు డా. కె. సౌజన్య, . ఎస్. స్వాతి, విద్యార్థులు, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డా. రేఖా నరేష్ బాబు, విద్యార్థులు, అలాగే బీ. ఫార్మసీ, డి. ఫార్మసీ, ఎం. ఫార్మసీ మరియు ఫార్మా డీ విద్యార్థులు విస్తృతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఈ పంట నమోదు తప్పని సరిగా చేసుకోవాలి

### వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్

పొన్నూరు, జనవరి 13, ప్రభాతవార్త: ప్రస్తుత రబీ సీజన్‌లో రైతులు తాము పండిచే పంటలను ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్ సూచించారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి, తాళ్ళపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ రైతులు అందుకు సంబంధించిన




పత్రాలను రైతు సేవా కేంద్రానికి తీసుకెళ్ళి నమోదు చేయించుకోవాలన్నారు. ప్రస్తుతం మొక్కజొన్న పైరు 25రోజుల నుండి 40రోజుల పెరుగుదల దశలో ఉందన్నారు. ఈ దశలో మొక్కజొన్న పైరులో ఎరువుల యాజమాన్యం, కలుపు నివారణ చర్యలు గురించి వివరించారు. అపరాల పైర్లలో 20-25రోజుల దశలో అక్కడక్కడ ఆకుల మీద చిత్త పురుగులు కనిపిస్తున్నాయన్నారు. దీని నివారణకు వేప గింజల కషాయం 5శాతం ఎకరాకు ఒక లీటర్ పిచికారి చేయాలన్నారు. 30రోజుల దశలో ఒక తేలికపాటి నీటి తడి ఇచ్చి తరువాత ఆ తేమలో కలుపు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపిఈఓ సింహాద్రి సురేష్‌బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చేబ్రోలులో కార్డన్ అండ్ సెర్చ్

**చేబ్రోలు(పొన్నూరు), జనవరి 13, ప్రభాతవార్త:** గంజాయి, మాదక ద్రవ్యాలు వినియోగించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకొంటామని తెనాలి డిఎస్పీ జనార్ధనరావు హెచ్చరించారు. చేబ్రోలు మండల పరిధిలోని నారాకోడూరు స్పిన్నింగ్ మిల్లుల ప్రాంతంలో మంగళవారం కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలకు అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నాయా..?లేదా..? అనే విషయాలను పరిశీలించారు. పత్రాలు లేనివాటిని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా జనార్ధనరావు మాట్లాడుతూ యువత గంజాయి, మాదక



ద్రవ్యాలకు అలవాటుపడి యువత తమ జీవితాలను నాశనం చేసుకొంటున్నారన్నారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించేవారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రశ్నలేదన్నారు. కార్మికులు ఎక్కువగా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు తమ వద్ద సమాచారం ఉందన్నారు. సమాచారం మేరకు ఈ ప్రాంతంలో కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు చెప్పారు. ప్రస్తుతం సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు, పేకాట తదితర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు రూరల్, అర్బన్ సిఐలు కృష్ణయ్య, లావూరి వీరానాయక్, ఎస్సైలు వాగాల శ్రీహరి, జగన్మోహనరావు, లక్ష్మీ, వీరనారాయణ, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో రోడ్డు వెంట ఆక్రమణలు

### అవస్థలు పడుతున్న ప్రజలకు, ప్రయాణికులు, స్థానికులు

**చెరుకుపల్లి,జనవరి12, ప్రభాతవార్త :** గ్రామాల్లో సౌకర్యాలను మెరుగుపరచాలని ప్రభుత్వం ఎన్నో రకాలుగా పథకాల పక్కన రోడ్డుపై వరకు అక్రమ కట్టడాన్ని ఏర్పరచుకోవటమే కాకుండా చెత్తాచెదారాన్ని ఈ ప్రాంతంలో అధిక మొత్తంలో నిలవ



ద్వారా ప్రయత్నిస్తున్నప్పటికీ గ్రామాల్లోని కొందరు స్థానిక వ్యక్తులు స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజల సౌకర్యాలకు అసౌకర్యం కల్పించడమే కాకుండా అపరిశుభ్రతకు సైతం పాల్పడుతున్నారు. మండల కేంద్రమైన చెరుకుపల్లి కస్తూరి వారి పేట నుండి ఆరంబాక వెళ్లే ప్రధాన దారి వెంట ఆక్రమణలకు పాల్పడి అక్కడే చెత్తాచెదారాన్ని నిల్వ చేస్తున్నారు. దీనివలన రెండు గ్రామాలకు రాకపోకలు సాగించే ప్రజలు ముఖ్యంగా పాఠశాలలు ,కళాశాలలకువెళ్లే విద్యార్థినీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనటమే కాకుండా అపరిశుభ్ర వాతావరణానికి గురవుతున్నా మని వ్యక్తం చేస్తున్నారు. రెండు గ్రామాల మధ్య ఉన్న ప్రధాన సిమెంటు రోడ్డు చేయడం వలన వాహనదారులు, బాటసారుల వాహనాల రాకపోకలు కు ఆటంకం ఏర్పడి తీవ్ర అవస్థలు పడుతున్నారు. పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని అక్రమ కట్టడాలను తొలగించి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు, ఇరు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. అక్రమ కట్టడం కూడా ప్రధాన రహదారి కి ప్రధాన మలుపు వద్ద చోటు చేసుకోవడం ప్రమాదాలకు సైతం ఆవాసంగా మారింది. ఇప్పటికైనా పాలకులు, పంచాయతీ అధికారులు దీనిపై తగిన చర్యలు తీసుకొని ఆక్రమణ తొలగించి ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# హిందూ ఫార్మసీ కళాశాలలో ఘనంగా యువజనోత్సవాలు

**గుంటూరు విద్య జనవరి 13 ప్రభాతవార్త :** హిందూ ఫార్మసీ కళాశాలలో యువజనో త్సవాలు ఘనంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి నాగభూషణం తెలిపారు .ఈ ఉత్సవాలకు కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించి మాట్లాడారన్నారు. మనదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 12వ తేదీన స్వామి వివేకానంద జన్మ దినోత్సవాన్ని యువజనో త్సవ దినముగా జరుపుకుంటున్నామని తెలిపారు. స్వామి




వివేకానంద ఆలోచనలు ఆదర్శాలు యువతకు స్ఫూర్తిదాయకమని రంగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఏబీవీపీ ప్రతినిధులను కార్యక్రమంలో విద్యార్థులకు పరిచయం చేశారు. హిందూ డిగ్రీ కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఎస్వీఎస్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతరానికి లేవండి మేల్కొనండి మీ గమ్యాన్ని చేరేవరకు కృషి చేయండి అనే పిలుపును విద్యార్థులకు ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన సాంస్కృతిక ఆటల పోటీలు వ్యాసరచన తదితర పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల గౌరవ చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి చేతుల మీదుగా బహుమతి ప్రధానం గావించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్ మధుసూదన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ ప్రత్యూష, డాక్టర్ పి సీతారామయ్య, డాక్టర్ జి ఇందిరా ప్రియదర్శిని తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం పాత్ర పరిపాలనపై స్పష్టమైన ఆదేశాలు జారి

**గుంటూరు విద్య జనవరి 13 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ 2026 జనవరి 13న విడుదల చేసిన మెమో ప్రకారం, మోడల్ ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్ పాత్ర పాఠశాల పరిపాలనపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జారీ చేసిన ముఖ్యాంశాలు ప్రకారంపాఠశాల పరిపాలన బాధ్యతలువివిధ రకాల పాఠశాలల్లో హెడ్‌మాస్టర్‌గా ఎవరు వ్యవహరించాలో స్పష్టం చేయబడింది.అప్పర్ ప్రైమరీ పాఠశాల ఉన్న చోట మోడల్ ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్ పోస్టు ఉన్నప్పటికీ, అక్కడ అప్పర్ ప్రైమరీ విభాగం ఉంటే, ఆ విభాగంలోని సీనియర్ స్కూల్ అసిస్టెంట్ హెడ్‌మాస్టర్‌గా వ్యవహరిస్తారు. అప్‌గ్రేడెడ్ హైస్కూల్ ఉన్న చోట (హెడ్‌మాస్టర్ పోస్ట్ మంజూరు కాని పక్షంలో) అప్‌గ్రేడ్ చేయబడిన హైస్కూల్‌లోని సీనియర్ స్కూల్ అసిస్టెంట్ ఆ పాఠశాలకు హెడ్‌మాస్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. హైస్కూల్ ఉన్న చోట అయితే మోడల్ ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్ పోస్టు ఉన్నప్పటికీ, హైస్కూల్ కూడా నడుస్తుంటే, ఆ హైస్కూల్‌లోని గ్రేడ్॥ హెడ్‌మాస్టర్ సదరు పాఠశాలకు హెడ్‌మాస్టర్‌గా వ్యవహరిస్తారు. బోధన విధులు నిర్వహించే అంశంలో మోడల్ ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్ లేదా స్కూల్ అసిస్టెంట్, ప్రాథమిక పాఠశాలలోని ఇతర ఉపాధ్యాయులతో సమానంగా బోధన విధులను నిర్వహించాల్సి ఉంటుంది. 202526 విద్యా సంవత్సరంలో ఎటువంటి అకడమిక్ లేదా పరిపాలనాపరమైన అంతరాయం కలగకుండా ఈ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆ మేరకు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ప్రాంతీయ విద్యా సంచాలకులకు, జిల్లా విద్యాధికారులకు ఆదేశించడం జరిగింది.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**-51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

**-తెనాలి నియోజకవర్గానికి రూ.36 కోట్లు నిధులు మంజూరు**

**-రూ.3.5 కోట్ల నిధులతో రహదారుల నిర్మాణం.**

కొల్లిపర, జనవరి 13, ప్రభాతవార్త:భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు అద్భుతమైన అవకాశాన్ని కల్పించారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు.మంగళవారం అత్తోట,కొల్లిపర వీరభద్ర స్వామి కాలనీ,తూములూరు గ్రామాలలో సిసి రోడ్లను ప్రారంభించారు. అనంతరం తూములూరు సెంటరులో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మనోహర్ మాట్లాడుతూ దీనిలో భాగంగానే రాష్ట్ర పౌర సరఫరాల శాఖ 3517 ధాన ్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో వ్యవసాయ, రెవెన్యూ,పౌరసరఫరాల శాఖల సిబ్బంది,జాయింట్ కలెక్టర్లు అద్భుతంగా పనిచేసారని మనోహర్ ప్రశంసించారు.రైతాంగానికి 3884 మంది రైతుల వద్ద రూ.61 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలోకి నగదు చెల్లించినట్లు చెప్పారు.ప్రత్యేకంగా కొల్లిపర మండలంలో 1910 మంది రైతుల వద్ద ధాన్యం



కొనుగోలు చేసి రూ.25 కోట్ల 28 లక్షలు చెల్లించామన్నారు.రైతులకు అందాల్సిన గిట్టుబాటు ధర కల్పిస్తున్నామని తెలిపారు.ఈ ప్రాంతంలో వర్తమాన పరిస్థితులను దృష్టిలో ఉంచకుని వ్యవసాయం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.రాబోయే రోజులలో అధిక దిగుబడి వచ్చేలా ప్రజలు కోరుకున్న వెరైటీ ధాన్యం పండించడంలో మార్పు రావాలన్నారు.ఎక్కువగా బిపిటి,స్వర్ణ మసూరి ధాన్యం పంటలతో పాటు ఫిబ్రవరి,మార్చి మాసాలలో ఉద్యానవన పంటలను సాగుచేయాలన్నారు.రైతులతో సెమినార్ ఏర్పాటు చేసి ఆయిల్‌ఫార్మ్ సాగుపై దృష్టి పెడితే విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పరిస్థితి ఉండదన్నారు.రైతులకు ఎకరానికి రూ.80 వేల నుంచి రూ.లక్ష ఆదాయం పొందే పరిస్థితి ఉంటుందన్నారు.ఏలూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా ఆ ప్రాంతంలో పర్యటిస్తున్నప్పుడు రైతులలో మార్పు కనిపిస్తున్నదని చెప్పారు.సిఎం చంద్రబాబు పాలనలో డ్రిప్ ఇరిగేషన్,కంపెనీల నుంచి రావాల్సిన మొక్కలు, పరికరాలపై సబ్సిడీ అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కొల్లిపర మండలంలో అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనుకడుగు వేయకుండా రూ.3 కోట్ల 50 లక్షల విలువైన రహదారులు ప్రారంభించుకున్నామన్నారు. అందరి తరపునా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను అభినందిస్తున్నానని మనోహర్ చెప్పారు.రాష్ట్రంలో ఎవరికీ ఇవ్వని విధంగా పంచాయతీ రాజ్ నిధుల నుంచి తెనాలి నియోజకవర్గానికి రూ.36 కోట్ల నిధులు మంజూరు చేశారని ఆయన పేర్కొన్నారు.రాబోయే రోజులలో ప్రతి గ్రామం నుంచి సిమెంటు రోడ్లు,సైడు కాల్వల నిర్మాణం చేపడతామన్నారు.కోటిరెడ్డి గుర్తు చేసిన విధంగా డొంక రోడ్ల నిర్మాణం చేపడతామని మంత్రి మనోహర్ స్పష్టం చేశారు.ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని

ఉపయోగపడే విధంగా నమ్మకం,భరోసా కల్పించేందుకు ప్రతి ఒక్కరూ శ్రమించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా 75 కిలోల బస్తా ధాన్యానికి రూ.1792 చెల్లించామని ఆయన చెప్పారు.ఈ ఖరీఫ్ సీజనులో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులను 70-80 కి.మీ దూరం తిప్పించారని ఆయన గుర్తు చేశారు.కావాలనే దళారులను ప్రోత్సహించే విధంగా కొన్ని మిల్లులకు మాత్రమే ఉపయోగపడే విధంగా ఆ ప్రభుత్వం వ్యవహరించిందన్నారు.రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని సంతోషంతో విక్రయించుకునే పరిస్థితి నాడు లేకపోయిందన్నారు.గత సంవత్సరం 48 గంటలలో రైతుల ఖాతాలకు డబ్బులు వేస్తామని చెప్పిన విధంగానే చెల్లించగలిగామని మనోహర్ చెప్పారు.ఈ సంవత్సరం 24 గంటలలోనే డబ్బులు వేస్తామని ఖరీఫ్ సీజనుకు ముందే చెప్పినప్పటికీ 70 శాతం మంది రైతులకు 4 గంటలలోనే డబ్బులు వేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు.ప్రకృతి వైపరీత్యాల సమయంలోనే ముందుకు వచ్చి విమర్శలు చేయడం మానుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ హితవు పలికారు.ఏ విధంగా గతంలో చిత్తశుద్ధితో పనిచేశారో వైసీపీ వారిని ప్రశ్నించాలన్నారు.రైతే రాజన్న అన్నటువంటి నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తెనాలి ప్రాంతంలో ఎందుకు ధాన్యం కొనుగోలు చేయలేదో ప్రజలు విశ్లేషించుకోవాలని ఆయన సూచించారు.వైసీపీ పాలన చివరి సంవత్సరంలో తెనాలి నియోజకవర్గంలో 29 మంది వద్ద మాత్రమే ధాన్యం కొనుగోలు చేశారని ఆయన చెప్పారు.2024-24 సంవత్సరంలో కొల్లిపర మండలంలో 17 మంది రైతుల నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేశారన్నారు.63 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే నాటి ప్రభుత్వం కొనుగోలు చేస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం

చెప్పారు.గ్రామాలను కలిపే విధంగా రహదారుల అభివృద్ధిపై దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు.అంతర్గత రహదారులను అభివృద్ధి చేస్తామన్నారు. రైతులకు అవసరమైన డొంకరోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి మనోహర్ హామీనిచ్చారు.కొల్లిపరలో గతంలో నిర్మించిన రక్షిత మంచినీటి పథకాని ౨ 5 సంవత్సరాలు నిర్వీర్యం చేసారన్నారు.రూ.3 కోట్లు మంజూరు చేసి మరమ్మతులు చేస్తామన్నారు.ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీరందేలా జలజీవన్ పథకం ద్వారా చర్యలు తీసుకుంటామని చెప్పారు.వైద్యం గురించి దూర ప్రాంతాలకు వెళ్ళకుండా గత సంవత్సరంలో నిర్వహించినట్లే ఈ సంవత్సరం కూడా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయిస్తానని ఆయన తెలిపారు. ప్రతి 3 నెలలకోసారి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి కంటి,ఆరోగ్య సమస్యలపై వైద్యం అందించేందుకు కొల్లిపరలో అద్భుతమైన వైద్యశాలను ఏర్పాటు చేసుకున్నామని వైద్య పరికరాల సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత మంత్రితో మాట్లాడటం జరిగిందని మనోహర్ వివరించారు.తూములూరు అడ్డరోడ్డులో పెద్దలు కలిసి వస్తే నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తానని గతంలో చెప్పానని త్వరలో కార్యాచరణకు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు నమ్మకంతో కూటమి ప్రభుత్వం వెంట నడిచినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. ఇతర జిల్లాల పర్మిట్స్ ఇవ్వడంతో పోటీపడి ధాన్యం ధర రూ.300 నుంచి రూ.400 వరకు అదనంగా చెల్లించి కొనుగోలు చేసారని ఆయన తెలిపారు.రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా తెనాలి నుంచి 3 రైళ్ళు ఏర్పాటు చేసి ధాన్యం తరలింపుకు చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.25 వేల 800 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని చెప్పారు.గతంలో వైసిపి ప్రభుత్వం 285 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసిన విషయాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేసారు.ఇంకా నాలుగైదు వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు అనుమతి వస్తుందని అధికారులు చెబుతున్నారని ఆయన అన్నారు. తెనాలి నియోజకవర్గం నుంచి గుంటూరు జిల్లా వరకు లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలలో ,వసతి గృహాలలో, అంగన్‌వాడీ కేంద్రాలలో మధ్యాహ్న భోజనం పథకం కోసమే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రూ.9878 కోట్లు రైతుల ఖాతాలోకి జమచేసామని చెప్పారు.రాబోయే రోజులలో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలనే లక్ష్యంతో ఉన్నట్లు ఆయన చెప్పారు.కూటమి ప్రభుత్వం రైతులకు బాసటగా నిలుస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గుమ్మడి సిద్ధార్థ,ఎంపిడివో విజయలక్ష్మి,డిప్యూటీ ఎంపిడిఓ భార్గవ్,నాయకులు అడపా నారాయణరెడ్డి, కొండా కిషోర్ రెడ్డి,యర్రు వెంకయ్యనాయకుడు, భీమవరపు కిషోర్ రెడ్డి, కట్టా శ్రీహరి రెడ్డి, ఆళ్ళ వీరారెడ్డి, దివ్వెల ఏడుకొండలు,చౌడేశ్వరరావు పాల్గొన్నారు.

# మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య పై అవగాహ

**వట్టిచెరుకూరు, జనవరి 13, ప్రభాతవార్త :** మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య పథకాల అమలుపై, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బంది మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు, బాలల అక్రమ రవాణాను అరికట్టేందుకు బాలలపై , మహిళలపై లైంగిక దాడుల నివారణకు, భ్రూణ హత్యల నివారణ పై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల బారి నుండి పిల్లల రక్షణకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు, హాస్టల్ వార్డెన్లు, రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ లు స్కూలు, కళాశాల కళాశాల దగ్గరలో ఉన్న షాపులపై నిఘా ఉంచాలన్నారు. మాదకద్రవ్యాలు అమ్ముతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు అధికారులక, సంబంధిత ఉన్నతాధికారులకు తెలపా లన్నారు. గృహహింసకు, వేధింపులు ఎదుర్కొంటున్న మహిళలు పునరావాసం, న్యాయ సలహా కోసం ఉమెన్ హెల్ప్ లైన్ 181 సంప్రదించాలని, జిల్లా మహిళా ప్రాంగణంలో ఉన్న మహిళా శిశు సంక్షేమశాఖ ద్వారా నిర్వహిస్తున్న సఖి వన్ స్టాప్ సెంటర్ ను సంప్రదించాలని సూచించారు అందుకు గ్రామస్థాయిలో మహిళలకు అవగాహన కల్పనకు డిఆర్డిఏ శాఖ సిబ్బంది తకు చర్యలు తీసుకుంటుందని



వివరించారు.పని ప్రదేశాలలో మహిళలు లైంగిక వేధింపులకు గురైనచో మండల స్థాయి నోడల్ అధికారి ఎంపీడీవో ను సంప్రదించి ఫిర్యాదు అందించాలన్నారు. నేడు అకారణంగా భార్యాభర్తల మధ్య క్షణికావేశంతో విడిపోతున్న మహిళలకు మహిళా శిశు సంక్షేమ శాఖ వన్ స్టాప్ సఖి సెంటర్లో ఫ్రీ మ్యారిటల్ కౌన్సెలింగ్ సదుపాయం ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెస్ కె ఉషారాణి, అంగన్వాడీలు ఎన్. మాణిక్యం, బి.కృష్ణకుమారి, ప్రమీల, పూజారి భాస్కరరావు, పెద్దలు ఎం.హరిబాబు, కె. శ్రీనివాసరావు, ఎం. కుశలరావు, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# సేవ-స్నేహం లయన్స్‌క్లబ్ ఉద్దేశం

### -లయన్స్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలు ఝన్సీరాణి

**పొన్నూరు, జనవరి 13, ప్రభాతవార్త:** సేవ-స్నేహం ముఖ్య ఉద్దేశంగా మెల్విన్ జోన్స్ లయన్స్‌క్లబ్‌లను ఏర్పాటు చేశారని లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలు బేతాళ ఝాన్సీ రాణి అన్నారు. స్థానిక లయన్స్ పాలీ సర్వీస్ సెంటర్‌లో మంగళవారం లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మెల్విన్ జోన్స్ ఆలోచన విధానంతో ఏర్పాటైన లయన్స్‌క్లబ్‌లో నేడు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మందికి సేవా కార్యక్రమాలు



అందిస్తూ ముందుకు దూసుకుపోతున్నాయన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించాలనుకునే వారికి లయన్స్‌క్లబ్‌లు చక్కటి వేదికగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు చీరలు, దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు.అదేవిధంగా క్యాన్సర్ వ్యాధిగ్రస్తురాలు భూలక్ష్మికి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి.మోహనలక్ష్మి, కోశాధికారి పి.నిర్మలాదేవి, మాజీ జోన్ ఛైర్మన్ జి.కృష్ణకుమారి, బి.ఉమాకుమారి, సాంస్కృతిక కార్యక్రమాల జిల్లా ఛైర్‌పర్సన్ మన్నవ అనసూయాదేవి, శేషుకుమారి తదితరులున్నారు.

# 40 లక్షలతో 100 సంవత్సరాల ఆయుష్షు

**పెదనందిపాడు జనవరి 13(ప్రభాతవార్త)** పెదనందిపాడు లో 100 సంవత్సరాల పైగా చరిత్ర కలిగిన జడ్పీ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరగా పూర్వ విద్యార్థు లు అప్నా జడ్పీహెచ్‌ఎస్‌ఎల్ ఫైర్ అసోసియేషన్ గా ఏర్పడి పూర్వ విద్యార్థుల నుండి నిధులు సమీకరించి సుమారు 40 లక్షల అంచనాలతో తాము చదువుకున్న పాఠశాలను అదే రూపంలో మార్పు లేకుండా మరమ్మత్తులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అసోసియేన్ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ కోదండరామయ్య



మాట్లాడుతూ. పాఠశాల కప్పు 90 శాతం పూర్తయిందని. కొంచెం హైట్ లేపి గోడలకు సిమెంట్ చేయించి రంగులు వేసి కొత్తదనం కొట్టే వచ్చే విధంగా పనులు చేసేందుకు నిర్ణయం జరిగిందన్నారు. ఇప్పుడు వంద సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ పాఠశాల భవనం మరొక 100 సంవత్సరాలకు ఆయుష్షు పెంచటమే తమ లక్ష్యం అన్నారు. డాక్టర్ కోదండరామయ్య వెంట అసోసియేషన్ సభ్యులు గుంటుపల్లి అప్పారావు. మక్కెన జవహర్ రాణి. ఎన్నారై ఆళ్ళ వెంకట్. రావి శివరామకృష్ణయ్య. బండి నాగేశ్వరరావు. గేరా మోహన్ రావు. వెల్లంకి శివరామ ప్రసాద్. కొత్త శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# శాఖా గ్రంథాలయం తనిఖీ

**తాడేపల్లి,జనవరి 13,ప్రభాతవార్త :** స్థానిక శాఖా గ్రంథాలయంలో మంగళవారం గుంటూరు జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వంగదారి సుబ్బరత్తమ్మ విచ్చేసి తనిఖీ చేశారు.సంబంధిత రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు.



పాఠకులు పెంచాలని సూచనలు ఇచ్చారని గ్రంథాలయాధికారి షేక్ నాగూర్ భాషా తెలిపారు.

